


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
ఆదివారం| 16 నవంబరు 2025
పేజీలు 8

## పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా పాటించాలి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్రా..స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్,జేసీ



కలెక్టరేట్ ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్న కలెక్టర్ రాజకుమారి, జేసీ కార్తీక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొని పారిశుధ్య చర్యలు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్, డీఆర్వో రామునాయక్, అధికారులు పాల్గొన్నారు.

మిగతా 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

## పరిశుభ్రమైన వాతావరణంతో ఆరోగ్యవంతమైన సమాజం

- వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పరిశుభ్రమైన సమాజం-ఆరోగ్యవంతమైన సమాజానికి దారి తీస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలం లోని నన్నూరు గ్రామ పంచాయతీలో వ్యక్తిగత సమాజ పరిశుభ్రత అనే థీమ్‌తో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 3వ శని వారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత అనే థీమ్‌తో కార్యక్రమాలు చేసుకుంటు న్నామన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు నాటడం వల్ల కలిగే

మిగతా 2లో



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్

## నైనాలప్ప పుణ్యక్షేత్రం దివ్యదర్శనం

- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు



**సంజామలమేజర్,న్యూస్:** నంద్యాల జిల్లాలో శ్రీశైలం, మహానంది, యాగంటి తరువాత నైనాలప్ప ఆలయానికి ప్రత్యేక స్థానం కలిగి ఉన్నది. కోరిక కోర్కెలు తీర్చే ఓంకారేశ్వరుడి భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిపారు. సహజ సిద్ధి ఎర్రమల్ల కొండల్లో వెలిసిన ఈ క్షేత్రంలో ప్రతి ఏటా కార్తీకమాస కడసోమవారం ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.

మిగతా 2లో

## ఇదేనా స్వర్ణాంధ్రా..స్వచ్ఛాంధ్రా..!



కలెక్టరేట్ ఆవరణలో కార్యాలయం వద్ద పేరుకుపోయిన చెత్తా చెదారం

## టీజీవీ కళాక్షేత్రానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తెలుగు బుక్ ఆఫ్ రికార్డుల్లో జీవన సాఫల్య పురస్కారం అందుకుని టీజీవీ కళాక్షేత్రానికి ఒక పేరు ప్రతిష్ట తీసుకురావడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, టీజీవి కళాక్షేత్రం చైర్మన్ టీజీ వెంకటేష్ తెలిపారు. శనివారం సాయంత్రం తన కార్యాలయంలో

మిగతా 2లో



అధ్యక్షులు పత్తి ఓబులయ్యకు అవార్డును అందచేస్తున్న టీజీ వెంకటేష్



## కార్తీక పరవశం..!

-శ్రీశైలంలో కార్తీక భక్తుల సందడి

-కొనసాగుతోన్న భక్తుల రద్దీ..శోభిల్లుతోన్న మల్లన్న సన్నిధి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో కార్తీక భక్తుల రద్దీతో సందడి వాతావరణం నెలకొంది.కార్తీక దీపారాధనల తో మల్లన్న సన్నిధి శోబిల్లుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగురాష్ట్రాల భక్తులు సైతం అధిక సంఖ్యలో తరలి వస్తుండడంతో క్షేత్రంలో కార్తీక రద్దీ కొనసాగుతోంది.కార్తీక మాసం ముగియనున్న నేపథ్యంలో భక్తుల తాకిడి దృష్ట్యా దేవస్థానం అధికారులు ముందస్తు ప్రణాళికను అమలు చేస్తూ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయాలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామిఅమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా చర్యలు చేపట్టారు.భక్తులు వేకువజామునే పవిత్ర పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి,అమ్మవార్ల ను దర్శించుకుని

మిగతా 2లో



సూర్య www.suryaa.com



# పరిశుభ్రమైన వాతావరణంతో ఆరోగ్యవంతమైన సమాజం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనాల గురించి, ప్లాస్టిక్ వాడకం ఎలా తగ్గించాలి, నీటిని, నీటి వనరులను ఎలా వాడుకోవాలి, ఎంత పరిశుభ్రంగా ఉంచాలనే దానిపై కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిశుభ్రతను ప్రతిఒక్కరు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ సహాయంతో టాయిలెట్‌లను నిర్మిస్తున్నామని, ప్రజలు టాయిలెట్‌లను ఉపయోగించుకోవాలన్నారు. మలవిసర్జన బయట చేస్తే మట్టిని, నీటిని రెండింటిని కలుషితం చేసినవారవుతారన్నారు. దానివల్ల ఎన్నో రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి 10మందిలో ఐదుమందికి క్యాన్సర్ ఉంటుందని రాబోయే తరం పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కన్నా ముఖ్యంగా మట్టి, నేలని, గాలిని, నీటిని సంరక్షించుకుని వారికి ఇవ్వాలన్నారు. అలాగే నీటి వసతులు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయో అక్కడ ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్, యూరియాలాంటివి ఎక్కువగా వినియోగించకుండా ఆర్గానిక్ ఫార్మింగ్ చేయాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం కోసం రూ.4వేలు పెట్టుబడి పెడితే రూ.60నుండి రూ.70వేల వరకు లాభం వచ్చే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా విద్య అనేది చాలా ముఖ్యమని ఎన్నిసమస్యలు వచ్చినా పిల్లల్ని చదివించాలని కలెక్టర్ తల్లిదండ్రులను కోరారు. అనంతరం జిల్లా



విద్యార్థులకు శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

పరిషత్ ఉన్నత పాఠశాల వంటగదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందచేయాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు. జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ బాస్కర్, తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓ నాగ అనసూయ, డివిఎల్‌డిఓ రమణరెడ్డి, ఎంఈఓ ఓంకార్ యాదవ్, సర్పంచ్ బ్రహ్మయ్య, టిడిపి నాయకులు విశ్వేశ్వరరెడ్డి, విజేయుడు, ఖాజామియ్యా, శంసుద్దీన్, కర్ణాటకం శేఖర్, సర్కార్, విద్యాకమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నైనాలప్ప పుణ్యక్షేత్రం దివ్య దర్శనం

(మొదటి పేజీ తరువాయి)



ఇక్కడి ప్రత్యేకత గత నెల 22వ తేదీ నుండి కార్తీకమాసం ప్రారంభమైన క్షేత్రానికి కార్తీక శోభ నెలకొంది. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఉత్సవాలు ఆదివారం నుండి ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.

**400 సంవత్సరాల చరిత్ర కలిగిన క్షేత్రం :** కోవెలకుంట్ల, జమ్మలముడుగు రహదారి ప్రక్కన సంజామల మండలం అక్కంపల్లె గ్రామ సమీపంలోని ఎర్రమళ్లలో వెలిసిన నైనాలప్ప దివ్యక్షేత్రమైన చారిత్రక నేపథ్యం ఉంది. సుమారు 400 సంవత్సరాల క్రితం కర్నాటకకు చెందిన శివభక్తుడు చెన్నబసప్ప కుటుంబంతో సహా ఈ ప్రాంతంలో నివశించేవారు. ఒకరోజు రాత్రి కళలో సాంబశివుడు దర్శనమిచ్చి ఈ కొండపై ఆలయం నిర్మించాలని ఆజ్ఞపించారు. అక్కంపల్లె గ్రామస్థులు మహా భక్తులు కాబట్టి వారి సహకారం తీసుకోమని శివుడు సూచించినట్లు బసప్ప భార్య శివాంబకు తెలిపారు. గ్రామస్థుల సహకారంతో చెన్న బసప్ప ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాడు. తన ఎద్దులతో రాళ్లను కొండపైకి తీసుకెళ్లి గర్భగుడిని నిర్మించాడు. నేలగుహ పేరుగాంచిన? దిగువ కలిగి పైన ఉన్న ఆలయానికి వెళ్లేందుకు శివసోపానాలు కలిల్పించాడు. ఇప్పటికే నేలగుహ సహజంగా గదులతో చల్లగా ఉండటం ఆలయ మహిమగా భావిస్తారు. పగల్లో నిర్మించిన నిర్మాణా పనులు రాత్రికి సరిచేయబడ్డాయని శివగణాలు స్వయంగా ఆలయ నిర్మాణంలో పాల్గొన్నాయని పురాణ కథనాలు చెబుతున్నాయి.

**బసవప్ప దైవ సమాధి :** శివుని ఆశిస్సులు పొందినందుకు చెన్నప్ప కాశీ ప్రయాణం చేశాడు ఆ సమయంలో శివాంగ గర్భవతిగా ఉండగా పుట్టిన కుమార్తెకు శరణ్య? అని నామకరణం చేశారు. కొన్ని సంవత్సరాల తరువాత కాశీ నుండి తిరిగి వచ్చిన బసప్ప కుమార్తెను భార్యగా పొరపాటుపడి తప్పుగా ప్రవర్తిస్తాడు. అపార్థాన్ని గ్రహించిన తరువాత పశ్చాత్తాపంతో ఓంకారేశ్వరుని సమక్షంలో తన కళ్లను తొలగించి నైయనాలు లేని వారినయ్యాయని బాధపడ్డాడు. కొంత కాలం బాధను భరించలేక జీవసమాధి అయ్యాడు. అతని ఎద్దులకు కూడా ప్రక్కనే సమాధులు నిర్మించారు.

**కార్తీక కడసోమవారం ఉత్సవ వేడుకలు :** కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఏటా తిరుణాల అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని ఈ సారినవంబరు 16,17తేదీల్లో అంకురార్పణ, ఓంకారేశ్వరుని కళ్యానం, ధ్వాజారోహణం,కులస్థాపన, రుద్రాభిషేకాలుస్వామి వారి గ్రామోత్సవం, సరస్వతి నాటక మండలి , నాటకాలు, కోలాటాలు, హరిభజనలు, హరికథలు భక్త కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ.ఒ చంద్రుడు, ప్రధాన అర్చకుడు హరి తెలిపారు. అన్నదాన కార్యక్రమాలు వృషభరాజముల పోటీలు కూడా నిర్వహిస్తారని తెలిపారు.

**భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక బస్సు సర్వీసులు నిర్వహించబడును :** కడసోమవారంనాడు బస్సుల రాకపోకలకు ఇబ్బందుల లేకుండా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, జమ్మలముడుగు డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు.

# టీజీవీ కళాక్షేత్రానికి తెలుగుబుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సన్మానం అందుకున్న పత్తి ఓబులయ్య అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీజీవి కళాక్షేత్రం కార్యవర్గ సభ్యులు పాల్గొన్న సభలో టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కళాక్షేత్రం సాంస్కృతిక నిలయంగా మారాలని కోరారు. ఇతర సభ్యులు కళాసేవ చేస్తూ అవార్డులు అందుకోవాలని అభిలాషించారు. అనంతరం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ ఇది తన జీవితంలో ఒక మరిచిపోలేని ఘట్టమన్నారు. ఇందుకు కార్యవర్గ సభ్యుల సహకారం ఎంతో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాగంటి ఈశ్వర్, కోశాధికారి కె రామస్వామి, ఉపాధ్యక్షులు సివి రెడ్డి, మియా, దాశెట్టి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు ఇనాయత్, మద్దయ్య, ఈశ్వరయ్య, కెవి రమణ, బాల వెంకటేశ్వర్లు, రాజారత్నం, రమేష్, కాంతారావు, సంఘ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మిరప రైతుల ఇబ్బందులను తీర్చండి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** మిరప రైతుల ఇబ్బందులను తీర్చాలని మండల పరధిలోని హెబ్బటం గ్రామనికి చెందిన రైతులు లింగప్ప, ఈరన్న సంబంధిత ఉన్నతాధికారులను కోరారు. గ్రామంలోని మిరప చెట్ల చెనిపోతున్నాయని నివారణకు టికోడ్రామ్ మందు కోసం రైతు సేవా కేంద్రానికి వెళ్తే ఎవ్వరు అందుబాటులో లేరని చెప్పారు. వ్యవసాయా సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదర్కోంటున్నట్లు రైతులు వాపోయారు. ప్రతి గ్రామానికి రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినా సరైన సమయానికి సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో కేంద్రానికి వెళ్లి వెనదిరిగే పరిస్థితి తమకు ఏర్పడిందని రైతులు చెప్పారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైతు కేంద్రాలపై నిఘా ఉంచాలని రైతులు కోరుతున్నారు.



# పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకర జీవనానికి, సమాజ అభ్యున్నతికి, అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందన్నారు. డీఆర్వో రామునాయక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత వంటి శుభ్రత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్‌తో పాటు జేసీ, అధికారులు, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# కార్తీక పరవశం..!

(మొదటి పేజీ తరువాయి)

కార్తీక దీపాలను వెలిగించి మొక్కులను తీర్చుకుంటున్నారు.కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు ఆలయ ధ్వజస్తంభానికి ఆకాశదీపాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేస్తున్నారు. స్వామి,అమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక విధులతో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉభయదేవాలయ వేళల్లో మార్పునకు అనుగుణంగా తెల్లవారు జామున 3.30 గంటలకే ఆలయ ద్వారాలు తెరచి స్వామి అమ్మవార్లకు దేవస్థాన సర్కారీ సేవలు నిర్వహించి తదుపరి భక్తులకు దర్శనాలువీలు కల్పిస్తున్నారు.కార్తీక మాసం ముగుస్తుండటంతో రద్దీ పెరుగుతోన్న నేపథ్యంలో ఉచిత,శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోతున్నాయి. ఈ క్రమంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా. రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వామిఅమ్మవార్ల దర్శనార్థం అధిక సమయంపాటు వేచి ఉన్న భక్తులకు ఉపశమనార్థం క్యూలైన్లోని భక్తులకు అల్పాహారం, త్రాగునీరు అందజేశారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు :** కార్తీకమాసోత్సవాల సందర్భంగా శ్రీశైల దేవస్థానంలో పలు ధార్మిక,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆలయ దక్షిణ మాడవీధుల్లోని నిత్య కళారాధన వేదిక వద్ద ప్రతిరోజు సాయంత్రం హరికథ, బుర్రకథ,సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం,భక్తిరంజని లాంటి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

# ఇదేనా స్వర్ణాంధ్రా..స్వచ్ఛాంధ్రా..!

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 2047నాటికి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మరియు పరిశుద్ధంగా ఉంచడం, వ్యర్థాల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణం, ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో ఒక అవగాహన తీసుకురావడం ఆరోగ్యకరమైన వాతావరణం తీసుకురావడానికి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుంది. పరిశుభ్రత లేకుండా అభివృద్ధి సాధ్యపడదు అన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రతి మూడవ శనివారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారుల నుండి ప్రతి ఉద్యోగి పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేసి కార్యాలయాల పరిసరాలను తామే స్వయంగా శుభ్రం చేసుకుని ప్రతిఒక్కరికి ఆదర్శంగా నిలవాలని ఈ సందేశం ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చి వారి వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు చేసి స్వచ్ఛభారత్ మిషన్‌ను సఫలీకృతం చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. కానీ ఇదేదో ఒక భారమైన పని అనుకన్నారో ఏమో..కర్నూలు జిల్లాలో అధికారులు కేవలం నామమాత్రంగా వారి వారి కార్యాలయాల పరిసరాలను శుభ్రపరిచినట్లు నటిస్తూ ఫోటోలకు ఫోజులిస్తూ మేముసైతం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్తులమని బడాయిలకు పోవడం తప్ప వాస్తవిక పరిసరాలను చూస్తే వారు చేసే కార్యక్రమాలు ఇట్టే అర్థమవుతాయి. స్వయాన జిల్లా కలెక్టర్లే ప్రతి మూడవ శనివారం నిబద్ధతతో ఈ కార్యక్రమాన్ని ఊరూర, గ్రామ గ్రామాన నిర్వహణ చేస్తూ వస్తున్నారు. కానీ జిల్లా స్థాయి అధికారులు అలాగే జిల్లా స్థాయి కార్యాలయాల్లో పేరుకే ఈ కార్యక్రమం అన్నది స్పష్టంగా వారి కార్యాలయాలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఈ దృశ్యాలు చూస్తే అసలు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అటుంచి పారిశుద్ధ్య పనులైనా పూర్తి స్థాయిలో జరుగుతున్నాయా అనే అనుమానాలు కలుగక మానవు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారిణి తమ కార్యాలయ సిబ్బందితో కార్యాలయం ముందు భాగంలో శనివారం ఉదయం తమ సిబ్బందితో వచ్చి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ కార్యక్రమం ప్రతిజ్ఞ చేయించి నేరుగా కార్యాలయంలోకి వెళ్లిపోయారు. వారితో పాటు వచ్చిన సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు సైతం ఆమె వెంటే వెళ్లిపోయారు. మరి జిల్లా కలెక్టర్ ఉండే ఆవరణలో ఒక జిల్లా రెవెన్యూ అధికారిణి ఇలా ప్రవర్తిస్తే ఇక కింది స్థాయి ఉద్యోగులు కానీ, మిగతా శాఖల అధికారులు ఎలా పనిచేస్తున్నారో ఇట్టే అర్థమవుతుందని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.





కలెక్టరేట్ ఆవరణలో కార్యాలయం వద్ద పేరుకుపోయిన చెత్తా చెదారం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం - ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం బేతంచర్ల పట్టంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో %ూహీూ (ఖ%) 2.0 ద్వార నూతన గృహాల మంజూరు పత్రాలను అర్హులైన లబ్దిదారులకు అందచేశారు.వారు మాట్లాడుతూ ఆయా గ్రామ సచివలయాల్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ నాగమణి,ఎంపిడిఓ ఫజుల్ రహిమాన్,కమిషనర్ హరిప్రసాద్,టిడిపి మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య,పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్న లక్ష్మీ,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జన్ జాతీయ గౌరవ్ దివాస్

**మేజర్‌న్యూస్,చాగలమర్రి:**గిరిజన నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నవంబర్ 15న దేశమంతా జన్ జాతీయ గౌరవ్ దివస్‌ను జరుపుకుంటున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో జన్ జాతీయ గౌరవ్ దివాస్ ను శనివారం ఘనంగా జరిపారు.




చెంచుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న అధికారులు

ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మునుపటి విధానాలకు భిన్నంగా గిరిజన వర్గాల అభ్యున్నతికి పాటుపడటం జరుగుతుందన్నారు.అనంతరం చెంచుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము పాత గృహాలలో నివాసముంటున్నామని అవి వర్షాలు పడినప్పుడు కారుతున్నాయని చెంచులు తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకరాగా ఈ సమస్యను జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే అఖిలప్రియ దృష్టికి తీసుకెళ్ళి గృహాలు మంజూరయ్యేలా కృషి చేస్తామని అధికారులు హామి ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాహీర్‌హుసేన్,ఏఓ రాజేంద్ర ప్రసాద్, ఈఓతారకేశ్వరి,హౌసింగ్ ఏఈ నవీన్, ఏపిఎం నాగమ్మ,ఎంసీఓ రాజ్‌కుమార్, ఐటిడీఏ సిసి వెంకటరమణ ,సచివాలయ సిబ్బంది,చెంచులు పాల్గొన్నారు.

## ఎస్‌టిపిను త్వరితగతిన పూర్తి చేయాలి

**:- కమీషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలోని జమ్మిచెట్టు ప్రాంతంలో ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. జమ్మిచెట్టు వద్దనున్న 10ఎంఎల్‌డి ఎస్టిపి పనులను శనివారం కమీషనర్ పరిశీలించారు. పనుల పురోగతి, హంద్రీనది, నీటి ప్రవాహం పెరిగే సందర్భాల్లో తీసుకుంటున్న జాగ్రత్తలు



పనులను పరిశీలిస్తున్న కమీషనర్ విశ్వనాథ్

వంటి అంశాలపై ఆయన విచారణ జరిపారు. కొత్తగా అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణాన్ని చేపట్టాలని, జూన్‌లోగా అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కమీషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ రాంమోహన్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివప్రసాద్, డిఈఈ గంగాధర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



పుస్తకాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జివిఆర్ ఉన్నత పాఠశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె రామచంద్రుడు, స్థానిక గ్రంథాలయ అధికారి అశోక్, పాఠశాల నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గ్రంథాలయాల పట్ల అవగాహన సదస్సును నిర్వహించి, పుస్తక పఠనం వలన కలిగే లాభాలు, గత చరిత్ర విషయాలను తెలుసుకోవడం వలన విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రత్ననాయక్, వీర ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు కిషోర్, నాన్ టీచింగ్ సిబ్బంది గాజుల కృష్ణమోహన్, లైబ్రరీ అసిస్టెంట్ దండు కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మార్కాపురం ఎంపిపి స్కూల్‌లో స్వచ్ఛత, వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎంపిడిఓ జి నాగశేషాచల రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ నాగష్‌లు తెలిపారు. శనివారం మార్కాపురం గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఏపి ఫైనాన్స్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, హెచ్‌ఎం, ఐసిడిఎస్ టీచర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. మండల స్పెషల్ ఆఫీసర్

**మిడుతూరుమేజర్‌న్యూస్ :**మనపరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరచేరవని మండల ప్రత్యేకాధికారి జాకీర్ హుస్సేన్ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అధికారులందరూ మానవహారం నిర్వహించారు అనంతరం ఏఎన్ఎం,ఆశా వర్కర్లు బడి పిల్లల చేత ఇంట్లో శుభ్రత పాటించడం అవసరం చిన్నపిల్లలు చిన్నపిల్లలు వ్యక్తిగత శుభ్రత మరియు హ్యాండ్ వాష్ లపై జాగ్రత్త వహించాలని సూచించారుఇంటింటికి తిరిగి తడి చెత్త, పొడి చెత్త, నిలువ చేసే విధానం, సీజ నల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తెలిపారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి పరిసరాలు మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తడి చెత్త ,పొడి చెత్త నిలువ చేసే విధానం, సీజ నల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు పై మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి వివరించారు. అనంతరం చౌడేశ్వరి



టెంపుల్ వద్ద ,పోలీస్ స్టేషన్ ,తాహాసిల్దార్ కార్యాలయం శుభ్రపరిచారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశరథరామయ్య, ఎమ్మార్వో శ్రీనివాసులు ,ఎస్సై సిహెచ్ ఓబులేష్, ఎంఈఓలు ఫైజునిసా మల్లికార్జున నాయక్ హెడ్మాస్టర్ సాయి తిమ్మయ్య పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్ సింగ్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యమని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు అన్నారు. డిఐజి కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ల ఆదేశాల మేరకు శనివారం పోలీసు అధికారులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు రహదారి భద్రతా



డ్రంక్‌అండ్‌డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు

నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో పోలీసులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్‌స్పీడు, ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్లకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని ప్రజలకు సూచించినట్లు తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**-సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణు గోపాల్**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సెట్కుర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు వారి ఆధ్వర్యంలో పట్టణంలోని పడకండ్ల రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (రెగ్యులర్) కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచం మన జీవితాల్లో అంతర్భాగంగా మారడంతో, సైబర్ నేరాల ముప్పు కూడా పెరుగుతోందన్నారు. అనుమానాస్పద గేమ్స్, యాప్‌ల నుండి దూరంగా ఉండడం సైబర్ బుల్లింగ్, గేమింగ్ వ్యసనం వంటి అంశాలపై అవగాహన కలిగి ఈ నేరాలను అర్థం చేసుకొని సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మనల్ని మనం మరియు మన వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవచ్చన్నారు. సైబర్ నేరాలను నివారించడానికి సురక్షితమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని, ఫిషింగ్ స్కాంల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తెలియని సోర్స్‌ల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేయకుండా ఉండాలని, నగదు లావా దేవిలను బ్యాంకులో నిర్ధారించుకోవాలని, సోషల్ మీడియా మరియు ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో వ్యక్తిగత వివరాలను పరిమితం చేయాలని తెలియచేసారు. నేడు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలైన ఆన్‌లైన్ మోసాలను ఎలా ఎదుర్కొవాలి, సైబర్ స్టాకింగ్, మాల్‌వేర్ లపై అవగాహన కల్పించారు. స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అధిక రాబడి పథకాలపై అప్రమత్తంగా ఉండాలని




మాట్లాడుతున్న సెట్కూరు సీఈవో

కోరారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాన్ని గమనించినట్లయితే లేదా ఎవరైనా అనుకోకుండా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేయడంతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫిర్దోజ్ అన్జూమ్, కళాశాల అధ్యాపకులు, సెట్కూరు సిబ్బంది శ్యాం బాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్నపల్లెలో స్వచ్ఛ ఆంధ్రా..స్వచ్ఛ దివాస్

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం బండిఆత్మకూరు మండలంలోని పార్నపల్లె గ్రామంలో సర్పంచు షబ్బీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులన్నీ శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు షబ్బీర్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవితం గడపటం సాధ్యమ




ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచు, ఎంపీడీఓ

వుతుందని అన్నారు. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నప్పుడు రోగాలు దరిచేరుతాయని అన్నారు. కాబట్టి ప్రజలందరూ ప్లాస్టిక్ పదార్థాలను వాడటం తగ్గించాలని అన్నారు. ఎంపీడీఓ గాయత్రీ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పొందుతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఇర్ఫాన్, సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులు, పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి - ఏపీఎం అంబమ్మ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెలుగు ఏపీఎం అంబమ్మ అన్నారు. ఏపీఎం అంబమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజ పరిశుభ్రతపై అన్ని గ్రామాల్లోని సంఘాలతో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మనం మాత్రమే పరిశుభ్రంగా ఉండి మన చూట్టు అపరిశుభ్రంగా ఉంటే సరిపోదని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంటూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ సుమతి, ఎఫ్‌పీవో సీసీ కర్రెన్న, సీసీలు డీపాల్, డాన్‌సింగ్, వీవోఏలు, తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల్లో శోభిల్లిన కార్తీక దీపోత్సవం

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** కార్తీకమాసంలో భాగంగా మండలంలోని వివిధ దేవాలయాల్లో నిర్వహించిన కార్తీక దీపోత్సవం కార్యక్రమం శోభిల్లింది.శనివారం గ్రామానికి రెండు కిలో మీటర్ దూరంలో ఉన్న అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి ఉదయాన్నే విశేషంగా పూజలు చేసి ఆకుల అలంకరణ చేశారు.భకుత్తిలు స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు చేశారు.సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో వివిధ ఆకృతిలతో ఏర్పాటు చేసిన దీపాలను భక్తులు భక్తిశ్రద్ధలతో వెలగించారు.దింతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిక్కరించింది.వచ్చిన భక్తులకు ఆలయ సేవా సమితి సభ్యులు తీర్థప్రసాదాలను అందించారు.ఆదేవిధంగా స్థానిక సవదత్తి యల్లమ్మ దేవి దేవాలయంలో శుక్రవారం రాత్రి భక్తులు దీపోత్సవ కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు.దేవికి ప్రత్యేకంగా పూజలు చేసి ఆకుల పూల ఆలంకరణ చేశారు.భక్త మహిళలు అధిక సంఖ్యలో హజరై దీపాలను


దీపాలను వెలగిస్తున్న భక్తులు

వెలగించారు.దీపాల కాంతులతో దేవాలయం శోభిల్లింది.వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.మండలంలోని కార్తీక దీపోత్సవ కార్యక్రమం విశేషంగా జరిగాయి.

# శివనంది దేవస్థానం చైర్మెన్‌గా పుష్పరాజ్


నూతన ధర్మక ర్తలతో ఆలయ ఈఓ

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నవ నందులలో ఒకటైన బండిఆత్మకూరు మండల పరిధిలోని కడమలకాల్వ గ్రామంలో ఉన్న శివనందీశ్వర దేవస్థానం నూతన పాలక మండలి చైర్మెన్‌గా గ్రామానికి చెందిన మద్దిగారి పుష్పరాజ్‌ను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. పాలక మండలి సభ్యులుగా వెంకటేశ్వర్లు, ఆర్.లక్ష్మీదేవి, కె.వెంకటేశ్వర్లు, ఆర్.లక్ష్మీ, ఏ.పార్వతమ్మ, నాగేశ్వరమ్మ, చంద్రకళ, జి.సధాశివరావు, ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఆలయ పూజారి దేవగుడి భవాని శంకర్ శర్మలను నూతన ధర్మకర్తలి మండలి సభ్యునిగా ఎన్నుకోవడం జరిగిందని ఆలయ ఈఓ నాగప్రసాద్ పేర్కొన్నారు. ఈ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారోత్సవాన్ని నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి పి.హరిశ్చంద్రా రెడ్డి పర్యవేక్షణలో చేపట్టడం జరిగిందని ఆలయ ఈఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నూతన చైర్మెన్ పుష్పరాజ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి, గ్రామ ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అంతే కాకుండా శివనందీశ్వర దేవస్థానం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిగారి బలరాముడు, మద్దిగారి మధన భూపాల్, పాపయ్య, మల్లికార్జున, తోట శివయ్య, సుబ్బలక్ష్మయ్య, వలి, చాకలి రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# పారపట్టిన కృష్ణమ్మ

**ఆదోని, మేజర్ న్యూస్ :** గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ –స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలోభాగంగా, శనివారం కుప్పగల్లు గ్రామంలో ఆమె పర్యటించారు. ముందుగా తిమ్మప్పస్వామి దర్శనం అనంతరం మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కళ్యాణ మండపం నిర్మాణాన్ని కృష్ణమ్మ పరిశీలించారు. గ్రామానికి అత్యంత అవసరమైన నిర్మాణం ఇది త్వరలోనే ఎంపి బస్తిపాటి నాగరాజుతో మాట్లాడి నిధుల సమీకరణకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను జెసిబి, ట్రాక్టర్ సహాయంతో కృష్ణమ్మ సేవా సైన్యం వాలంటీర్లతో తొలగించారు. శుభ్రపరిచే సమయంలో ఒక్కసారిగా పాము బయటకు రావడంతో గ్రామస్తుల్లో కాసేపు భయాందోళన నెలకొంది. అంగన్వాడి టీచర్ ప్రభావతి మాట్లాడుతూ, చాలా కాలంగా పాముల బెడదతో ఇబ్బంది పడుతున్నామని, ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా స్పందన లేదు. మీరు స్వయంగా వచ్చి

- అంగన్వాడీలో పాము సంచారం..
- స్వచ్ఛత వైపు గ్రామం పయానం..
- శుభ్రపరిచిన కృష్ణమ్మ సేవా సైన్యం


గ్రామాల్లో పనులు చేస్తున్న కృష్ణమ్మ

శుభ్రపరిచినందుకు గ్రామమంతా సంతోషిస్తుందన్నారు. గ్రామ వీధుల్లో నిల్వ ఉన్న నీటి ప్రదేశాలను కృష్ణమ్మ పర్యవేక్షిస్తూ, డ్రైనేజీలను చదను చేయించారు. ప్రభుత్వ పాఠశాల వద్ద చెత్త చెదారాన్ని పూర్తిగా తొలగించి పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను ఆమె పరిశీలించారు. గ్రామాల్లో ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, టీడీపీ యువ నాయకులు మేకడోణ హనుమంతు, సూరి, తిక్కస్వామి, అంజి, రమేష్, లక్ష్మన్న, వెంకటేష్, రవి, తిరుమల, సురేష్, అంగన్వాడి టీచర్లు ప్రభావతి ప్రవల్లిక, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు రమాదేవి పాల్గొన్నారు.

## ముస్లీం మైనార్టీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ముస్లీం మైనార్టీ దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ముస్లీంలకు ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నాడని టీడీపీ ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా నాయకులు బేతాళబడేసా, మైనార్టీ నాయకలు నజీరాసాహెబ్, డాక్టర్ మిన్నల్ల, మహల్ రహంతుల్లా అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని టీడీపీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇమామ్లు, మౌజన్లకు ఇవ్వాల్సిన వేతనాలను వైసీపీ ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలల వేతనాలు పెండింగ్ పెట్టారు. కూటమీ ప్రభుత్వం వచ్చాకా ఆ మూడు నెలల జీతంతో పాటు 2024 జూలై, నుంచి డిశంబరు వరకు వేతనాల కోసం రూ.45 కోట్లను 2025 ఫిబ్రవరి లో విడదల చేశారు. ఇప్పుడు 2025 జనవరి నుంచి సెప్టెంబర వరక ఉన్న 9 నెలల వేతనాల కోసం మరో రూ.90 కోట్లు విడుదల చేశారని తెలిపారు. ముస్లీం అభివృద్ధి టీడీపీతోనే సాధ్యంఅన్నారు. మదీనా, అక్బర్, నూరహమ్మద్, కొత్తింటి ఫకృద్దీన్, చాంద్ బాషా, మహమ్మద్, కొండలషఫీ, రాంపురం రఫీక్, పాముల అజీజ్, డాక్టర్ నూరహమ్మద్ పాల్గొన్నారు.

## టీడీపీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** టీడీపీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ మాజీ ఎంపీపీ హనుమంతు, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ ప్రభాకర్నాయుడు అన్నారు.శనివారంగాజులదిన్నె గ్రామంలో రూ.95 లక్షల తో చేపడుతున్న సీసీరోడ్డు, డ్రైనేజి పనులను వారు పరిశీలించారు. పనులు నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎఈ శివశంకర్, హరికృష్ణ, గాజులదిన్నె ప్రాజెక్టు మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు రంగస్వామి, టీడీపీ నాయుకులు పాల్గొన్నారు.



## టౌన్ బ్యాంకును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాం

**-రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు రుణం పెంచేందుకు ప్రతిపాదన**



వినతిని సమర్పిస్తున్న టౌన్ బ్యాంక్ పాలకవర్గం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** టౌన్ బ్యాంక్ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని, ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామని టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ బండా నరసప్పలు పేర్కొన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా శనివారం రెండవ రోజు ఎన్పిఏ, తదితర అంశాలపై డిసిఓకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం 5లక్షల ఉన్న రుణాన్ని 10 లక్షలు పెంచేందుకు చర్యలకు ప్రతిపాదన పెట్టినట్లు తెలిపారు. ఎన్పిఏ ఖాతాలకు చాలా ఏళ్లుగా పెండింగ్ ఉన్నాయని దాన్ని వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే డిగ్రీ అయిన పలు పాత రుణాలకు ఒక నెలలోపే వేలం ద్వారా అమ్మకంలో తీసుకురావడంలో అధికార యంత్రాంగం పూర్తి సహకారం అందించాలనే విజ్ఞప్తి చేశారు. ఎన్పీఏలు పెరుగుతుంటే బ్యాంక్ ఆర్థిక స్థితి దెబ్బతినే అవకాశం ఉందని పాలకవర్గం వెంటనే రికవరీపై పూర్తిగా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఉప్పర రవి, వెంకటేశ్వర రెడ్డి, భీమేష్, నరసింహులు, గిరి, షాలేం, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన


ఎమ్మెల్యేతో ఎంపికైన యువతీ యువకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని కె.వి సుబ్బారెడ్డి కాలేజ్ లో ఎమ్మెల్యే అఖిలప్రియ ఆధ్వర్యంలో 10 కంపెనీలతో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. ఈ జాబ్ మేళాకు 231మంది హాజరు కాగా 134 మంది యువతి యువకులు సెలెక్ట్ అవడం జరిగింది. సెలెక్ట్ అయిన యువతీ యువకులకు ఎమ్మెల్యేభూమా అఖిలప్రియ నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ జాబ్ కి సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసి, ప్రతి ఒక్కరూ మంచిగా జాబ్ చేసుకొని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పుడే కాకుండా ఇంకా రాబోయే రోజుల్లో కూడా ఎన్నో మెగా జాబ్ మేళాలు ఆళ్లగడ్డలో నిర్వహిస్తామని ఆళ్లగడ్డ తాలూకాలో నిరుద్యోగ యువతీ యువకులు ఎవరూ లేకుండా చూసుకుంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆళ్లగడ్డ తాలూకాకు ఐదు వేల ఉద్యోగాలు తెప్పిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

## మండలంలో స్వర్ణాంధ్రా..స్వచ్ఛంధ్రా కార్యక్రమ నిర్వహణ

**-పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన అధికారులు,నాయకులు**

**-విద్యార్థులకు వ్యక్తిగతపరిశుభ్రత అవగాహన**




**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండలంలో అధికారులు స్వర్ణాంధ్ర.. స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమానికి నాంది పలకాలని పాఠశాల అధ్యాపకులకు మండల అధికారులు సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను మనం సంరక్షించుకోవాలని భావితరాలకు భావితరాలకు కలుషితం లేని ఆక్సిజన్ అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటి ఎంపిడిఓ మహేశ్వరి, ఎంపిటిసి ఈరన్న గౌడ్,భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ స్కూల్‌లో స్వర్ణాంధ్రా..స్వచ్ఛాంధ్రా కార్యక్రమం


స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ఈ.ఒ.పి.ఆర్డీ శివప్రసాద్

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల పరిధిలోని అమ్మిరెడ్డి నగర్ గ్రామంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఈ.ఒ.పి.ఆర్డీ శివప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేయించారు. పరిశుభ్రత దేవాలయంతో సమానమని మనం నివశించే ప్రాంతాలను, పాఠశాలలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్యకరమైన జీవనానికి సమాజ అభ్యున్నతికి అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆయన అన్నారు. పాఠశాల ప్రాంగణంలో చెత్త తొలగింపు , మొక్కల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలలో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి గ్రామంలోని ప్రధాన కూడళ్లలో మానవహారంగా ఏర్పడి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఒ.పి.ఆర్డీ శివప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పిల్లల ఆధార్ బయోమెట్రిక్ కు ప్రత్యేక క్యాంపులు



**పాములపాడు మేజర్ న్యూస్ :** పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కోసం మరోసారి ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఈనెల17వ తేదీ నుండి26వతేదీ వరకు కొనసాగనున్నాయి. 5 నుండి 15 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలు తప్పనిసరిగా తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని . అప్డేట్ లేకపోతే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని క్యాంపుల్లో బయోమెట్రిక్ అప్డేట్ సేవలు పూర్తిగా ఉచితం అని, ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆధార్ కార్డులో పేరు, చిరునామ పుట్టిన తేదీ వంటి వివరాలను కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు ఈనెల 17,18 తేదీలలోమండల కేంద్రంలోని ఏపీ మోడల్ పాఠశాలలో, 19, 20 ఏఎన్ ఆర్ పాఠశాలలో, 21 తుమ్మలూరు జడ్పీ హైస్కూల్లో,22, లింగాల హైస్కూల్లో, 24 మిట్ట కందల హైస్కూల్లో, 25 వానాల హైస్కూల్లో, 26 వేంపెంట హై స్కూల్లో ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

# పట్టణఆర్యవైశ్యులకు విజ్ఞప్తి..

**ప్యాపిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా మురళీకృష్ణ**



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఈనెల 16వ తేదిన పట్టణ సమీపంలోని రాజా మురళీ తోట నందు కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని మన ఆర్యవైశ్య సంఘం తరపున ఏర్పాటు చేయడం జరిగిందని ప్యాపిలి పట్టణఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజా మురళీకృష్ణ మాట్లాడుతూ ఉదయం 10:30 గంటలకు అన్నపూర్ణదేవి పూజ, పరమశివుడికి రుద్రాభిషేకం, ఉసిరి చెట్టుకు పూజ, దీపం సమర్పించిన తరువాత వనభోజనం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆర్యవశ్యులందరూ తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. అదేరోజు ఉదయం 10:00 గంటలకు అమ్మవారి శాన దగ్గర వాహనం ఏర్పాటు చేయడం జరగిందని, కావున ఆర్యవైశ్యులందరూ తప్పక హాజరై అమ్మవారి కృపకు పాత్రులుకాగలరని కోరారు.

# బిజెపి నాయకుడు వ్యవహారశైలిని మార్చుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** బిజెపి నాయకుడు వ్యవహారశైలిని మార్చుకోవాలని కాంగ్రెస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దీలిప్ దోకా పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి బిజెపి నాయకుడుకు లేదని, కనీసం వార్డు మెంబరు స్థాయికి కూడ అర్హత లేదన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు సాయినాథ్ మాట్లాడుతూ, ఇప్పటికే చాలా అభియోగాలు మోస్తున్న నీకు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఒక దేవాలయ వ్యవహారంలో హెచ్చరించిన విషయం గుర్తు చేసుకోవాలన్నారు. నీ వ్యాఖ్యాలను వెనక్కి తీసుకోవాలని హితవు పలికారు. అనంతరం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు శ్రీనిత్ మాట్లాడుతూ, ఓటమి ఎరుగని మా నాయకుడు రాహూల్ గాంధీపై వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి రావు, ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్, ఎస్సీసెల్ మాణిక్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపే మైనర్లపై చర్యలు తప్పవు

**:- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎవరైనా మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. రాజ్‌విహార్ సెంటర్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మైనర్లు, వాహనాలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు పట్టుబడితే తక్షణమే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తల్లి దండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని, మార్పు రాకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం లైసెన్స్ లేకుండా బండి నడపబోమని మైనర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. మొదటిసారి కౌన్సిలింగ్ చేసి రెండోసారి పట్టుబడితే జరిమానాలు విధించనున్నామని ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

# ఘనంగా బిరసా ముండా 150వ జయంతి వేడుకలు



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిరం నందు శనివారం సీనియర్ ఆచార్యులు శ్రీను ఆధ్వర్యంలో బిరసాముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిరసాముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ శిశుమందిర్ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెదడుకు పిన్ హోల్ సర్జరీ..కోత లేకుండా ఆపరేషన్

**– శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యుల ఘనత**




సర్జరీ చేసిన శాంతిరామ్ వైద్యులతో బాధితుడు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత సంక్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సను పిన్‌హోల్ పద్ధతిలో అంటే కోత, కుట్టు, మచ్చ లేకుండా నిర్వహించి 63ఏళ్ళ వ్యక్తికి ప్రాణదానం చేశారు. వివరాల్లోకి వెళితే 63ఏళ్ళ వయస్సు ఉన్న ఒక వ్యక్తి బ్రెయిన్ అన్యూరిజం (మెదడులోని రక్తనాళం ఉబ్బి పగలడం) కారణంగా తీవ్రమైన రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో శాంతిరామ్ ఆసుపత్రి ఎమర్జెన్సీకి వచ్చారు. ఇలాంటి కేసులలో ప్రతి నిమిషం అమూల్యమైనదని వెంటనే స్పందించిన ఆసుపత్రి ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ నవీన్‌కుమార్ గోడా, న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ శివరామిరెడ్డి నేతృం లోని బృందం పరిస్థితి సమీక్షించి ఆపరేషన్ చేశారు. శాంతిరామ్ వైద్య బృందం అత్యాధునిక ఎండోవాస్క్యులర్ కాయిల్ ఎంబోలైజేషన్ పద్ధతిలో ఈ విధానంలో ఎటువంటి కోత లేకుండా కేవలం తొడ భాగం నుంచి రక్తనాళం ద్వారా ఒక ప్రత్యేక గొట్టాన్ని పంపి మెదడులోని పగిలిన రక్తనాళం వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్లాటినం కాయిల్స్ వేసి రక్తస్రావాన్ని తక్షణమే అదుపులోకి తెచ్చారు. రోగి కొద్ది రోజుల్లోనే పూర్తిగా కోలుకున్నారు. ప్రజలకు ఉన్నతస్థాయి వైద్యం అందించడమే మా లక్ష్యం అని ఈ అద్భుత విజయంపై శాంతిరామ్ ఆసుప త్రి డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రఘురాం, జనరల్ మేనేజర్ ఫ్రాన్సిస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మిస్టర్ శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నయ్ వంటి మహానగరాలలో మాత్రమే లభించి అత్యంత సంక్లిష్టమైన న్యూరో చికిత్సలను ఇప్పుడు 24/7 శాంతిరామ్ ఆసుపత్రిలో అందుబాటులోకి తేవడం మా ఆశయం అన్నారు.

# పచ్చని ప్రకృతితోనే పర్యవరణ సమతుల్యత సాధ్యం




మండలం అలువాలలో గ్రామస్థులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** పచ్చనిప్రకృతితోనే పర్యవరణం సమతుల్యత సాధ్యం అవుతుందని ఎంపీడీవో మణిమంజరి, అలువాలలో మూడవ శనివారం స్వర్ణఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కింద గ్రామలోని పలు వీదులలో పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్ స్టాండ్ ప్రాంగణం నందు మానవహారం ఏర్పాటు చేశారు. ఉద్యోగులు, విద్యార్థులు, గ్రామ ప్రజలచే ఎంపీడీవో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి రోజు పర్యవరణ పరిశుభ్రత కోసం కొంత సమయంను కేటాయించాలని కోరారు. ప్రకృతి పచ్చదనం ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగనం లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# శ్రీ రామ జయ రామ జయ జయ రామ అఖండ భజన




భజనలు చేస్తున్న భక్తులు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని బళ్లారి చౌరస్తాలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ దీక్ష స్వాములు శ్రీ రామ జయ రామ జయ జయ రామ అఖండ భజనలు చేశారు. కార్తీకమాస బహుళ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం ఉదయం 7గంటల నుంచి ఆదివారం ఉదయం 7గంటల వరకు శ్రీ రామ జయ రామ జయ జయ రామ అఖండ భజనలు చేస్తారు. ముందుగా శ్రీ వీరాంజనేయ స్వామికి వేదపండితులు వేద మంత్రాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలు, పూలతో అలంకరణ చేశారు. మధ్యాహ్నం హనుమాన్ దీక్ష స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణాధికారి పి దినేష్ సహకారం అందించారు. ఇందులో అర్చకులు హరిస్వామి, శ్యామసుందర శర్మ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు ఉమా మహేశ్వర్ గౌడ్, శ్రీనివాసులు, హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్నె గౌతమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎస్ఆర్ యూత్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ యువనేత ధర్మవరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎంఎస్ఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఎంఎస్ఆర్ కార్యాలయం వద్ద అభిమానులు బాణసంచా కాల్చి అనంతరం కేక్‌ను కట్ చేసి మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**ఎంఎస్ఆర్ యూత్‌ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం :** టిడిపి యువనేత ధర్మవరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని పాతబస్టాండ్ సమైక్యాంధ్ర కట్ట వద్ద మన్నె భరత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఎంఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, టిడిపి నాయకులు చక్రపాణిగౌడ్, సిటికేబుల్ కిరణ్, చనుగొండ్ల కాశీ, సీసంగుంతల బబ్లూయాదవ్, శేఖర్‌గౌడ్, బిఈడి.భాష, పార్థసారథిరెడ్డి(పార్థు), దొరపల్లి రవి, తిమ్మాపురం సుధాకర్‌నాయుడు, సెటిల్‌మెంట్ శెట్టి, ధర్మారం మల్లికార్జున, ఓబులాపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీఓ మహమ్మద్ దౌల పేర్కొన్నారు. శనివారం మహానంది గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జ్ డిప్యూటి ఎంపీడీఓ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. సాయంత్రం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ చలమయ్య, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్ల పంపిణీ

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు సాధువులకు, అనాధలకు, వికలాంగులకు, దుప్పట్ల పంపిణీని నిర్వహించారు. మీరాపురం గ్రామానికి చెందిన బత్తుల మల్లికార్జున రెడ్డి (ఓబుల దేవర చెరువు) ఎస్.ఐ మల్లికార్జున రెడ్డి సుమ దంపతుల కుమారుడు బత్తుల రిత్విక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భత్తుల రామ్మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డిలు, దుప్పట్ల పంపిణీ చేశారు. రిత్విక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# భారత ప్రజాస్వామ్యం – ఎన్నికలు

**భారత ప్రజాస్వామ్యం - ఎన్నికలు**

(Indian Democracy - Elections)

**ఎన్నికలు ప్రజాస్వామ్యానికి వెన్నుముక, ప్రభుత్వ నావకు చుక్కాని. పాలనా సాధానికి పునాది, మరియు శాంతి యుతంగా ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే వజ్రాయుధం లాంటివి. ప్రపంచ వ్యాప్తంగా 122 దేశాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కొనసాగుతుండటాన్ని బట్టి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని అర్ధంచేసుకోవచ్చు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత స్వాతంత్ర్యం పొందిన అనేక దేశాలలో నేటికి నియంతృత్వ పాలన కొనసాగుతున్న తరుణంలో మనదేశంలో మాత్రం నిజమైన సర్వసమగ్ర ప్రజాస్వామ్యం నిరాటంకంగా కొనసాగుతూనే ఉండటం హర్షించ దగ్గ విషయం.**

మనది బ్రిటన్ తరహా ప్రజాస్వామ్యం అయినప్పటికీ రాజ్యాంగ రూపకల్పన దశలోనే సర్వ సమగ్ర ప్రజాస్వామ్య ఏర్పాటుకు గాను అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా చట్టం ముందు అందరూ సమానులే, అందరికీ సమాన అవకాశాల కల్పన, సమన్యాయ పంపిణీ, సామాజిక భద్రత, సార్వత్రిక విద్య, ఆరోగ్యం మరియు ఇతర అవకాశాల కల్పన వంటి విషయాలలో భారత దేశం నిజమైన ప్రజాస్వామ్యంగా వెలుగొందుతుండటం హర్షించదగ్గ విషయం.

ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు రాజకీయ పార్టీలు, మనదేశంలోని బహుళపార్టీ వ్యవస్థ ఒక రకంగా ప్రజాస్వామ్యం యొక్క పరిధిని మరింత పెంచడానికి దోహదపడుతున్న అంశంగా పేర్కొనవచ్చు. అయితే ప్రజా రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోవడం వల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోతుందన్న విమర్శ ఉంది.

**భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రత్యేక లక్షణాలు:**

1. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ
2. స్వేచ్ఛాయుత ఎన్నికలు
3. కాలానుగుణ ఎన్నికల ఆధారంగా ప్రభుత్వాల మార్పు / ఏర్పాటు
4. రాజ్యాంగ బద్ధ స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్
5. బహుళ పార్టీ రాజకీయ వ్యవస్థ
6. స్వేచ్ఛాయుత న్యాయ వ్యవస్థ
7. కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ప్రభుత్వాలు
8. స్వేచ్ఛాయుత మీడియా
9. ప్రభుత్వ నియంత్రణలో మిలటరీ
10. శాంతియుత పద్ధతిలో అధికార మార్పిడి

వంటి విశిష్ట లక్షణాలను కలిగి ఉండి ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది.

మన పొరుగున వున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక వంటి దేశాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అస్థిరత్వాన్ని ఎదుర్కొంటుండగా మన దేశంలో మాత్రం ప్రజాస్వామ్యం సుస్థిరంగా కొనసాగుతూనే ఉన్నది. అంతేకాకుండా పశ్చిమదేశాల కంటే ఉన్నతంగా మన దేశంలో పేద, సామాన్య నిరక్షరాస్య ప్రజలు ఎన్నికల పట్ల ఆసక్తిని చూపడం మన ప్రజాస్వామ్యం గొప్పతనంగా భావించవచ్చు.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా వెలుగొందుతున్న భారత ప్రజాస్వామ్యం ఏడు దశాబ్దాల కాలంలో అనేక రంగాలలో విజయవంతమయినప్పటికీ కొన్ని అంశాలలో మాత్రం విఫలమయ్యిందన్న విమర్శలు ఉన్నాయ్. ముఖ్యంగా ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రధాన ఆధారమైన ఎన్నికల వ్యవస్థ లోని లోపాలు మొత్తం ప్రజాస్వామ్యాన్నే బలహీనపరుస్తున్నాయి. ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, ధనప్రాబల్యం, హింసాకాండ, అందులోను రాజకీయ పార్టీలు నేరస్తులకు కూడా ఎన్నికలలో పోటీచేసే అవకాశం కల్పించడం వల్ల నేరమయ రాజకీయాలు నేడు ప్రజాస్వామ్యాన్ని బలహీన




పరుస్తున్నాయమన్న వాదన కలదు. రాజకీయ పార్టీలకు సైద్ధాంతిక నిబద్ధత లేకపోవడం, రాజ్యాంగ లక్ష్యాలకు కట్టుబడి ఉండకపోవడం, వ్యక్తి ఆరాధన, కుటుంబ ఆరాధన వంటి అంశాల వల్ల అంతర్గత ప్రజాస్వామ్యం లేక దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను సరైన దిశలో నడిపించలేక పోతున్నాయి.

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన దేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

రాజ్యాంగంలోని XV వ విభాగంలోని నిబంధన 324 నుండి 329 (బి) వరకు గల ప్రకరణలు ఎన్నికల నిర్వహణకు సంబంధించినవి.

అదేవిధంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం – 1950, ప్రజాప్రాతినిధ్య (ఎన్నికల నిర్వహణ మరియు ఎన్నికల ఫిర్యాదు) నియమాల చట్టం – 1951, ఎన్నికల (సవరణ) చట్టం 2003 వంటి అనేక చట్టాలతో పాటు ఎన్నికల వ్యవస్థ సమర్ధవంతంగా ఎన్నికలను నిర్వహించడానికి గాను వివిధ కమిటీలను (సంయుక్త పార్లమెంటరీ కమిటీ, తార్కుండే కమిటీ, దినేష్ గోస్వామి కమిటీ) కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

రాజ్యాంగంలోని నిబంధన 324 ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్సభ, రాజ్యసభ, రాష్ట్ర విధానసభ, విధాన పరిషత్తుకు సంబంధించిన ఎన్నికలను నిర్వహించుటం, పర్యవేక్షించటం, ఎన్నికలకు సంబంధించిన ఆదేశాలను జారీచేసే అధికారాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వటం జరిగింది. ఎన్నికల కమీషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల తేదీలను, ఎన్నికల నియమావళిని, ప్రకటించడం, ఓటర్ల జాబితాను తయారు చేయడం, రాజకీయ పార్టీలకు గుర్తింపునివ్వటంతోపాటు ఎన్నికల ఫలితాలను ప్రకటించడం వరకు అన్ని దశలలో పూర్తిస్థాయి అధికారాలను కలిగి ఉండును. ఎన్నికల సంఘానికి నిర్దిష్టమైన అధికార యంత్రాంగం లేనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటుంది. రాజుల కాలంలో ప్రజలకు కావాల్సింది రాజులే నిర్ణయించేవారు కాని ఆధునిక కాలంలో ప్రజలే పాలకులుగా ఉన్నారు. భారత దేశం లాంటి ప్రాతినిధ్య ప్రజాస్వామిక దేశాలలో ఎన్నికలు ప్రజల్లో రాజకీయ, సాంఘీక చైతన్యాన్ని పెంచి ప్రజాభిప్రాయాన్ని న్యాయచట్టంలో ఇమిడ్చడమే కాకుండా పాలకులు ఎవరన్నది అంతిమంగా నిర్ణయిస్తాయి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతమవ్వాలంటే ప్రజాస్వామ్య ప్రక్రియకు ప్రాణాధారమైన ఎన్నికల వ్యవస్థ అత్యంత పటిష్ఠంగా ఉండాలి. అయితే మన ఎన్నికల వ్యవస్థలోని కొన్ని లోపాలున్నాయి.

**లోపాలు**

1. ఎన్నికలలో సాధారణ మెజారిటీ పద్ధతిని అనుసరించడం, బ్రిటీష్ వారి నుండి పొందిన ఈ విధానంలో పోలైన ఓట్లలో అత్యధిక ఓట్లను పొందిన వ్యక్తిని గెలిచినట్లుగా పరిగణించడం జరుగుతుంది.

ఉదాహరణకి మొత్తం ఓట్లలో పోలైన ఓట్లు 60 శాతం ఉంటే నలుగురు అభ్యర్థులు ఓట్లను పంచుకొన్నట్లయితే (20% 15% 16% 9%) 20 శాతం ఓట్లు పొందిన అభ్యర్థి గెలుపొందటం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే అంశం. ఇందులో 20 శాతం మంది అనుకూలంగా, 80శాతం మంది వ్యతిరేకంగా ఉన్నా అభ్యర్థి గెలుపొందటం చర్చనీయ అంశంగా మారుతున్నది. అంతేకాకుండా రాజకీయ పార్టీలు కూడా తక్కువ శాతం ఓట్లతో ఎక్కువ శాతం సీట్లను పొందటం ప్రతి ఎన్నికల్లోను కనపడుతున్నది.

ఉదాహరణకి 1999 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 28.35 శాతం ఓట్లతో 114 సీట్లను పొందగా బి.జె.పి మాత్రం 23.75 శాతం ఓట్లతో 182 సీట్లను పొందటం ఆశ్చర్యాన్ని కలిగించే అంశం.

2.ఎన్నికల్లో ధన ప్రభావం ఎక్కువగా ఉండటం, ప్రతి రాజకీయ పార్టీ గెలుపే పరమావాదిగా గెలిచే శక్తి వున్న వారికి టికె వారికి టికెట్లను ఇవ్వటం జరుగుతున్నది అదే విధంగా రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి అవసరమైన నగదు వనరుల కోసం ప్రైవేట్ సంస్థలు, కంపెనీల నుండి డొనేషన్ ను పొందటం, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా సంస్థలు, కంపెనీలకు సహాయపడటం సర్వసాధారణ అంశంగా మారుతున్నది.

3.ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వహణకు గాను ప్రత్యేకమైన యంత్రాంగం లేకపోవడం వల్ల తప్పనిసరిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికా యంత్రాంగాన్ని వినియోగించుకోవాల్సి రావడం వల్ల సాధారణంగానే అధికార దుర్వినియోగం జరిగే అవకాశం లేకపోలేదు.

4.ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకోవడం, రిగ్గింగ్ బూత్ ఆక్రమణ, ఎన్నికల సిబ్బందిపై దౌర్జన్యాలు వంటివి ఏదో ఒక చోట జరుగుతూనే ఉంటున్నాయి.

5. ఓటర్ల బలహీనతను ఆసరాగా చేసుకొని వారిని ఆకర్షించేందుకు జనాకర్షక పథకాలను ప్రవేశపెట్టడం, అదేవిధంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువుల సరఫరా వంటి చర్యలకు పాల్పడటం.

6.స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ఎన్నికల నిర్వహణ కష్టతరంగా ఉండటం మరో సమస్య.

**Dr. P. Harish,**
Director
**Perfect Academy, Hyderabad.**



## ఇంటలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ (ACIO) గ్రేడ్ 2 పోస్టుల భర్తీ

కేంద్ర హోం మంత్రిత్వశాఖకు చెందిన ఇంటలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటలిజెన్స్ ఆఫీసర్ (ACIO) గ్రేడ్ 2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 258 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటలిజెన్స్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషనల్ టెక్నాలజీ పోస్టులు 90, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ పోస్టులు 168 వరకు ఉన్నాయి. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 11 , 2025వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్, పీజీ ఉత్తీర్ణతతో పాటు 2023, 2024, 2025 గేట్ పరీక్షల్లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో అర్హత సాధించి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి సెప్టెంబర్ 28, 2025 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్ళ, ఓబీసీలకు మూడేళ్ళ వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 16, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

గేట్ స్కోర్, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, గేట్ స్కోర్ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఖాళీల సంఖ్యకు 10 రెట్లు చొప్పున దరఖాస్తులు వస్తే నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ, నైపుణ్య పరీక్ష ఢిల్లీలో జరుగుతుంది. ఎంపికైన వారికి నెలకు రూ.44,900 నుంచి రూ.1,42,400 వరకు జీతంగా చెల్లిస్తారు. దరఖాస్తు ఫీజు కింద యూఆర్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.200, మహిళలు ఇతర కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు రూ.100 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి.

**ఎంపిక విధానం..**

మొత్తం పరీక్ష 1175 మార్కులకు ఉంటుంది. ఇందులో గేట్ స్కోర్‌కు 750 మార్కులు కేటాయిస్తారు, స్కిల్ టెస్ట్‌కు 250 మార్కులు, ఇంటర్వ్యూకు 175 మార్కులు ఉంటాయి. ఇతర వివరాలకు https://www.mha.gov.in/en చూడండి.

# శ్రీసాయి విష్ణు ట్రావెల్స్ బస్సుకు రూ.86వేల జరిమాన




**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారిలో అమకతాడు టోల్‌ప్లాజా సమీపంలో శ్రీసాయి విష్ణు ట్రావెల్స్‌కు చెందిన మినీ బస్సుకు తనిఖీ చేసి రూ.86వేల 200ల జరిమాన విధించినట్లు డోన్ మోటార్ వాహనాల తనిఖీ అధికారి టి.క్రాంతికుమార్ తెలిపారు.హైదరాబాదు నుండి యాగంటికి ప్రయాణిస్తున్న ఏపీ28టీఏ3388 నెంబరు గల మినీ బస్సును వెంబడించి పత్రాలను పరీక్షించగా ఫిట్‌నెట్ లేనట్లు గురితచామన్నారు.అలాగే ట్యాక్స్ చెల్లించకుండగా మరియు డ్రైవర్‌కు హెవి డ్రైవింగ్ లైసెన్స్ లేవని ఆయన తెలిపారు.మినీ బస్సును ఆర్టీసీ డిపోకు తరలించామని మోటారు వాహనాల తనిఖీ అధికారి టి.క్రాంతికుమార్ పేర్కొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**గ్రంథాలయ అధికారిణీ తోటమ్మ**


పాల్గొన్న అధికారిణీ, కళాశాల లైబ్రేరియన్ విద్యార్థులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** నేటితరం యువతకు, విద్యార్థినీ, విద్యార్థులకు గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలనీ వెల్దుర్తి గ్రంథాలయ అధికారి తోటమ్మ పేర్కొన్నారు. గ్రంథాలయ 58వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని గ్రంథాలయ అధికారిణీ తోటమ్మ శనివారం గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వెల్దుర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు, కళాశాల లైబ్రేరియన్ యస్‌పి.ఖాజా పుస్తక ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పఠనాశక్తి పెంచుకోవాలని గ్రంథాలయాలకు నిరంతరం వస్తూ ఎన్నో మంచి పుస్తకాలను చదువుకొని జీవితంలో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి


కస్తూరిబా విద్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హౌసింగ్ పిడి, మండల ప్రత్యేక అధికారి హరి గోపాల్ సూచించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఓబులంపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు శానిటేషన్ గురించి వివరించారు. ముఖ్యంగా చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ స్వచ్ఛత వల్ల గ్రామాలు ఆరోగ్యవంతంగా మారుతాయని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త డబ్బాలలో వేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాలు రావన్నారు. అనంతరం కోట కందుకూరు గ్రామంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం వంటగదిని పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నూర్జహాన్, తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంఈఓ శోభా వివేకావతి , కస్తూరిబా విద్యాలయం ప్రిన్సిపాల్ సుందర కవిత ఉన్నారు.

# పాములపాడు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన




**పాములపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచగా, స్థానిక పాఠకులు వెంకటేశ్వర్లు, రవి, పరమేష్ పాల్గొని పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయ అభివృద్ధి దిశగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు రవి పరమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతోనే జబ్బులు దూరం


విద్యార్థులకు సూచనలు ఇస్తున్న వైద్య సిబ్బంది

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత పరిశుభ్రతతోనే రోగాలకు దూరంగా ఉండవచ్చునని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉయ్యాలవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది చేత వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. భోజనానికి ముందు, తరువాత చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. ఇలాంటి ఆరోగ్య సూచనలు పాటించినప్పుడే జబ్బులు ధరి చేరకుండా ఉంటాయని అన్నారు. వైద్య సిబ్బంది విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఎంఈవో -2 వీర ప్రతాప్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్, వైద్య సిబ్బంది దస్తగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణతో పేదలకు భారం : మాజీ ఎమ్మెల్యే


సంతకాలు సేకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**మేజర్ న్యూస్ -చాగలమర్రి :** పేదలకు ఉచిత వైద్యం అందించాలని లక్ష్యంతో పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యా అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని భావించడం వల్ల పేదలకు భారం పడుతుందని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి పేర్కొన్నారు శనిరారం చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే గంగుల కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమంలో ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎస్ఈసీ సభ్యులు షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త, జిల్లా బేస్బాల్ అధ్యక్షులు షబ్బీర్ (చక్రం సంస్థల అధినేత) ,గణేష్‌రెడ్డి,వెంకటరమణ,వైస్ ఎంపీపీ రఫి,ఖాదర్‌బాష,పెయింటర్ షరీప్, ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి,ఫయాజ్,సర్పంచులు రేనాటి బాలేశ్వర్ రెడ్డి దస్తగిరిరెడ్డి,ప్రతాప్‌రెడ్డి,గేట్ల మాబు,ఉపసర్పంచ్ సోహెల్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షబ్బీర్,టోపిబాష,దామోదర్,శ్రీను, బురాందిన్ , పార్టీ నాయకులు మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# దత్తతతో అనాథ పిల్లలకు బంగారు భవిషత్‌నివ్వండి

**- ఆత్మకూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ**
**- దత్తత పక్రియపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి**



అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ కోటేశ్వరమ్మ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పిల్లలు ఇక పుట్టరు అనే డాక్టర్ల ద్వారా నిర్ధారణ అయిన దంపతులు అనాథ పిల్లలను దత్తత తీసుకొని తల్లిదండ్రులు లేని లోటును తీర్చడంతో పాటు మీ పర్యావేక్షణలో మీ పిల్లలుగా అనాథ పిల్లలకు బంగారు భవిషత్‌ను ఇవ్వాలని ఆత్మకూరు ప్రాజెక్టు సిడిపిఓ కోటేశ్వరమ్మ అన్నారు. శనివారం దత్తత మాసోత్సవాల్లో భాగంగా మహిళ అభివృద్ధి శిశుసంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగాల అధికారిణుల ఆదేశాల మేరకు దత్తత ప్రక్రియపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో చట్టబద్ధమైన దత్తత ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఎవరికైతే పిల్లలు లేరో, ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న తర్వాత పిల్లలు కలగరని నిర్ధారణ అయిన దంపతులు అనాథ పిల్లలను చట్టపరంగా దత్తత తీసుకోనేలా అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన, వదిలి వేయబడిన పిల్లలను శిశు సంరక్షణ హోమ్‌లో ఉంటారని తెలిపారు. అలాంటి పిల్లలను దత్తత తీసుకోని వారి బంగారు భవిషత్‌ను, మంచి కుటుంబాన్ని ఇచ్చిన వారమవుతామని అన్నారు. సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు దత్తత ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. దత్తత తీసుకునేందుకు ఏవిధంగా నమోదు చేసుకోవాలి, దత్తత అంటే ఏమిటి, ఎవరు అర్హులు,ఏ వయస్సు వారిని ఎవరు అర్హులు, ఏవయస్సు వారిని ఏ వయస్సు వారికి దత్తత ఇవ్వోచ్చు అనే విషయాలను పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లపై ఉందన్నారు. అంకిత భావంతో పనిచేసి అనాథ పిల్లలకు మంచి కుటుంబంతో పాటు బంగారు భవిషత్‌ను అందించే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ 40 అడుగులకు పెంచాలి

**-అధికారులను సీపీఐ,మండల సమితి అడుగడునా నిలదీత**
**- సమాధానం చెప్పుకోలేక దాటివేస్తున్న అధికారులు**



**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి. బెలగల్ మండలంలో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ40అడుగులకు పెంచాలనిసీపీఐ,మరియు బెలగల్ మండల సమితి ధర్నా చేపట్టారు. ఈసందర్భంలో ముందుగా సీపీఐ మరియు బెలగల్ మండల సమితి నాయకులు ఆర్‌అండ్బి అధికారులను రోడ్డు విస్తరణ 40అడుగులకు పెంచాలని లేకుంటే మండలంలో ధర్నాలతో తీవ్ర ఆందోళన పోరాటాలకు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం ఎంపిడిఓకు రోడ్డు విస్తరణ 40 అడుగులకు పెంచాలని అందుకు మండల అధికారులు,నాయకులు చొరవ తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు మాట్లాడుతు మండలంలో డబల్ రోడ్డు వస్తుందని ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూసిన ప్రజలకు అధికారులు మొండి చెయ్యి చూపారని,అభివృద్ధి కి ఆమడ దూరంలో వున్న మండలం రోడ్డు రవాణా సౌకర్యం అంతంత మాత్రమే వున్న మండలంలో డబల్ రోడ్డుతో నైన రవాణా సౌకర్యం మెరుగుపడి గ్రామాలకు విద్య,వైద్యం వంటి కనీస సౌకర్యాలు మెరుగుడుతాయని భావించిన ప్రజలకు నిరాశే ఎదురైంది.ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం విస్తరణ 40 అడుగులకు పెంచి మండల అభివృద్ధికి ఆర్ అండ్ బి అధికారులు మండల అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సిపిఐమరియు బెలగల్ మండల సమితి నాయకులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు, శుభ్రత, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, అత్యవసర సేవల పరిస్థితులు తదితర అంశాలు పరిశీలించారు. హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ ఎలా సాగుతుంది సదుపాయాలు ఎలా ఉన్నాయని ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారితో ప్రత్యక్షంగా మాట్లాడి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రజలు సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధుల బారిన పడడం జరుగుతుందని కావున వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, సాధికార వైద్య సేవలు ప్రజలకు అందేలా తమవంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ఈ ఆరోగ్య కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల గర్భిణీ స్త్రీలు డెలివరీ కోసం ఎక్కువగా రావడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో వెళ్తోందని కావున హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు తగిన వైద్యం అందించి ప్రజలకు సేవ చేయాలని కోరారు. అలాగే ఎమ్మెల్యే హాస్పిటల్‌లో ఉన్న లాబొరేటరీ తనిఖీ చేసి ఎన్‌టిఆర్ వైద్య సేవ గురించి ఆరా తీశారు. ముఖ్యంగా గుండె జబ్బు వచ్చినప్పుడు ప్రాథమిక చికిత్సలో భాగంగా రూ.45వేలు పడే ఎలక్సిమ్ ఇంజెక్షన్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. ఈ ఇంజెక్షన్ ఈ హాస్పిటల్‌లో అందుబాటులో ఉందా లేదా అని వైద్యాధికారులను అడిగారు. వైద్యులు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే హాస్పిటల్ ఆవరణలో కంపచెట్లు ఉన్నాయని వాటిని తొలగించాలని, వాటర్ లీకేజీ ఉందని ఎమ్మెల్యే స్వయంగా గమనించి వాటిని తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్పిటల్ చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.


ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దస్తగిరి

సూర్య



# సంక్షేమ వసతి గృహాల్లో మౌళిక వసతుల పెంపుపై దృష్టి పెట్టాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక వసతులు అందుబాటులో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్, వసతి గృహాల్లో ఉన్న మౌళిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, సర్వశిక్షా అభియాన్ అదనపు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

పీడీ ప్రేమనాథ్ కుమార్, గురుకులం కో ఆర్డినేటర్ శ్రీదేవి, 38వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలను తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వదిలి వెళతారని, అలాంటి విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, శుభ్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో గత ఏడాది పది పరీక్షలు రాసిన 25వేల మంది విద్యార్థుల్లో 82శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారని 18శాతం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని హాస్టల్‌లో తగిన మౌళిక వసతులు ఏర్పాటు చేసే వరకు స్వయంగా పర్యవేక్షిస్తానని తాగునీరు, శుభ్రమైన మరుగుదొడ్లు, నాణ్యమైన ఆహారం, విద్యుత్ సదుపాయం, తదితర వాటిపై శ్రద్ధ వహించాలన్నారు.

# శ్రీశైలం డ్యాం చరిత్రలోనే ఈ ఏడాది అత్యధిక వరద

**-చీఫ్ ఇంజనీర్ షేక్ కబీర్ భాష**

**-సేవలందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాల అందుచేత**

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యామ్ చరిత్రలోనే ఈ ఏడాది అత్యధికంగా 2,306 టీఎంసీల వరద వచ్చిందని చీఫ్ ఇంజినీర్ షేక్ కబీర్ బాషా అన్నారు. 2025-26 గాను రికార్డ్ స్థాయిలో వరద నీరు వచ్చినప్పటికీ సిబ్బంది అహర్నిశలు శ్రమించినందుకు వారి సేవలను గుర్తించి 40 మంది వర్క్ చార్జ్,ఎన్ఎంఆర్ సిబ్బంది కి ప్రశంసా పత్రాలను శనివారం ఆయన అందజేశారు. అలాగే సీఈ వ్యక్తిగతంగా సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ముందుగా సిబ్బంది ఒక్కొక్కరితో సీఈ మాట్లాడారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారి, సిబ్బంది అని బేధం లేదు మనమందరం ముందు మనుషులమన్నారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ రాత్రి పగలు అనే తేడా లేకుండా అహర్నిశలు ఏ సమయంలోనైనా అన్ని పనులు చేపట్టి నాకు చర్యలు తీసుకుంటూ దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేసిన ఘనత తమ సిబ్బందిదే అన్నారు. రాష్ట్రంలో ఏ రిజర్వాయర్ నిండాలన్న ముందు శ్రీశైలం జలాశయం ఉండాలని, అధికారులు సిబ్బంది అంకితభావం నిజా యితీతో పని చేయటం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఇదే స్ఫూర్తితో సిబ్బంది అందరూ ఇకముందు కూడా అంకితభా వంతో పనిచేసే శ్రీశైలం యూనిట్కు డ్యాంకు మంచి పేరు తేవాల న్నారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బందితో అభిప్రాయాలను సీఈతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ఈ బాల చంద్రారెడ్డి, ఈఈ వేణుగోపాల్ రెడ్డి, డీఈఈలు తిప్పేస్వామి, గోపాల్ నాయక్, చిట్టిబాబు, ఇంజనీర్లు మల్లికార్జున, సామేల్ విజయ్, సుదర్శన్ రెడ్డి, ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేష్, కాంట్రాక్టర్ భాస్కరరావు తదితరులు ఉన్నారు.

**సిబ్బంది కొరత తీర్చండి :** శ్రీశైలం డ్యాం వద్ద సిబ్బంది కొరత వేధిస్తుం




దని పలువురు చీఫ్ ఇంజనీర్ కబీర్ భాషకు విన్నవించారు. అరాకొర సిబ్బందితో విధులకు కొంత ఆటంకం ఎదురవుతుందని, పూర్తిస్థాయిలో సిబ్బందినినియమించాలనిఆయనకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉన్న సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలని ప్రధానంగా బడ్జెట్ సమస్యను కూడా పరిష్కరించాలన్నారు. అలాగే శ్రీశైలం డ్యాంకు ఎన్నో ఏళ్లుగా అన్ని విధాలుగా సహకరిస్తూ.. పనులను చేపడుతున్న ప్రముఖ కాంట్రాక్టర్ భాస్కర్ రావు కూడా త్వరగా బిల్లులను మంజూరు చేయించేలా అధికారులు తర్వాత చూపాలని కోరారు.

**ఇంజనీర్ మల్లికార్జునకు ప్రశంసా పత్రం :** శ్రీశైలం డ్యామ్ నిర్వాహణలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీర్ మల్లికార్జునను జల వనరుల శాఖ అధికారులు సత్కరించారు. ఎన్నో ఏళ్లుగా శ్రీశైలం డ్యాం వద్ద విధులు నిర్వహిస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న ఇంజనీర్ మల్లికార్జున కు ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డు ప్రకటించింది. అయితే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తీసుకోవాల్సిన ప్రశంస పత్రాన్ని ఆయన ఫ్లడ్ డ్యూటీలో ఉండటంతో ఆ సమయంలో తీసుకోలేకపోయారు. దీంతో శనివారం అధికారులు ఆయనకు సంబంధిత ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలవతో సన్మానించి గేట్ల మల్లికార్జున అంటూ ఆయన సేవలను కొనియాడారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని పెండేకంటి నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో నడుపుతున్న శ్రీ ధాత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నాసా (నేషనల్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్)లో పాల్గొని గత కొన్ని సంవత్సరాలుగా అనేక విజయాలు సాధించి ప్రపంచ ఛాంపియన్‌లుగా విద్యార్థులు నిలిచారని ఆర్.ఐ చౌదరి తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించడానికి అమెరికాలో జరిగే ఐ.ఎ.ఎస్ డి.సి.కి హాజరయ్యే అవకాశం లభించిందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ తస్లీం మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని సృజనాత్మకత గురించి టీమ్ వర్క్ గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు నాసా కిట్ పంపిణీ



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం సురేష్ , ఆర్.ఐ చౌదరి, కోఆర్డినేటర్ గోవిందు, ప్రిన్సిపల్ తస్లీం, డీన్ హరీష్, నాసా ఇంచార్జి శివయ్య పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



శివపురంలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యంగా జీవించాలని స్పెషల్ ఆఫీసర్ పుల్లయ్య తెలిపారు. శనివారం మండలంలోని శివపురం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంను పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో పురవీధుల గుండా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు భోజనం చేసే ముందు, తరువాత చేతులను శుభ్రం చేసుకునేలా చూసుకోవాలి తెలిపారు. మన ఇళ్ల చుట్టూ మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బుక్ కీపర్, పాఠశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ చికిత్సలో సరికొత్త అధ్యాయం

# ఎంఆర్ లినక్ సాంకేతికత అందుబాటులోకి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి చికిత్సలో సరికొత్త సాంకేతికత అందుబాటు లోకి వచ్చిందని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ డాక్టర్ సునీత అన్నారు. శనివారం నగరంలోని యశోద హాస్పిటల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించే విషయంలో హైదరాబాద్ ఒక కీలక ముందడుగు వేసిందని




మాట్లాడుతున్న డా. సునీత

డాక్టర్ పీఎస్ఎన్ పీడియాట్రిక్ అండ్ రేడియేషన్ అంకాలజిస్టులు అత్యంత అధునాతనమైన ఎంఆర్ లినాక్ విధానాన్ని తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చామని ఈ సాంకేతికత ఎంఆర్ఐ (మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్) స్కానింగ్ సామర్థ్యాన్ని, లీనియర్ యాక్సిలరేటర్(రేడియేషన్) శక్తిని పరికరంలో మిళితం చేసి సాధారణ రేడియేషన్‌లో కణితి చుట్టూ ఆరోగ్యకరమైన కణజాలానికి రేడియేషన్ తగలకుండా ఉండేందుకు ఎక్కువ మార్జిన్ అవసరం అవుతుందని అయితే ఎంఆర్ లినక్ చికిత్స జరుగుతున్న సమయంలో నిరంతరం ఎంఆర్ఐ స్కానింగ్‌ను అందిస్తుందన్నారు. దీనివల్ల కణితిని దాని కదలికలతో సహ అత్యంత ఖచ్చితత్వంతో గుర్తించడం సాధ్యమవుతుందన్నారు. కేవలం ట్యూమర్‌పై మాత్రమే రేడియేషన్ కిరణాలను కేంద్రీకరించడం వలన ఆరోగ్యకరమైన అవయవాలు, కణజాలం దెబ్బతినకుండా కనిష్ట మార్జిన్‌తో రేడియేషన్ అందించవచ్చన్నారు. ఈ సాంకేతికత ద్వారా అధిక మోతాదు రేడియేషన్‌ను తక్కువ సిట్టింగ్‌లలో పూర్తి చేసే అవకాశం లభిస్తుందని ముఖ్యంగా ప్రొస్టేట్, కిడ్నీ, లివర్, ప్యాంక్రియాస్, లంగ్స్, బ్రెయిన్ ట్యూమర్ వంటి క్లిష్టమైన కేసుల్లో ఇది అద్భుతమైన ఫలితాలను ఇవ్వగలదని తెలిపారు. ఈ చికిత్స ద్వారా రోగులు శస్త్ర చికిత్స లేకుండానే శారీరకంగా, నొప్పిలేనివిధంగా ఉపశమనం పొందవచ్చని ఆమె తెలియజేశారు.

# అడవి పందిని వేటాడిన కేసులో ముద్దాయిలు అరెస్ట్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 25 తేదీన బండి ఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామసమీపములో కె.సి. కెనాల్ దగ్గర పట్టుకున్న అడవి పందిని వేటాడిన కేసులో ముద్దాయిలు ఈర్నపాడు గ్రామానికి చెందిన కల్లూరి వెంకట రమణ, కల్లూరి శ్రీనివాసులు, కలిడి ఈశ్వరయ్య అరెస్ట్ చేశామని బండ ఆత్మకూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నజీర్ జా తెలిపారు. వన్యప్రాణులను వేటాడిన, వాటి మాంసమును కొనడం మరియు అమ్ముడంచేసిన అటవీ వన్యప్రాణి చట్టము 1972 ప్రకారం నేరమని వన్యప్రాణులను వేటాడినవారికి 7 సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమానా విధించబడునన్నారు, కావునప్రజలందరూ వన్యప్రాణుల జోలికి వెళ్లకుండ అటవీశాఖ వారికి సహకారంఅందించాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నజీర్ జా తెలిపారు. వన్యప్రాణులను వేటాడిన వారి సమాచారం ను తెలిపినవోవారికితగిన పారితోషికం ఇచ్చి వారి వివరములు గోప్యంగాఉంచబడునువివరాలకు9885509574 నంబరుకు తెలియ జేయాలని కోరారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి.రామకృష్ణ గడిగుండం సెక్షన్ వై. నాగేంద్ర య్య, మొబైల్ పార్టీ నంద్యాల బి. పరమేశ్వరి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రేమ పాల్గొన్నారు.

# ఫోక్సో యాక్టు కేసులో నిందితుడు అరెస్టు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ఫోక్సో యాక్ట్ కేసులో తప్పించుకొని తిరుగుతున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఫోక్సో కేసుకు సంబంధించి కర్నూలు కోర్టుకు హాజరు కావాల్సి ఉండగా వాయిదాలకు రాకుండా తప్పించుకొని తిరుగుతున్న రాజ్‌కు మార్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. చాగలమర్రి మండలానికి చెందిన రాజ్‌కు మార్ కేసుకు సంబంధించి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్న ముద్దాయిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయినందున శనివారం అతనిని అరెస్టు చేసి కర్నూలు కోర్టులో హాజరు పరచగా నిందితుడికి జడ్జి రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

## స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ వి ఆర్ కళాశాల విద్యార్థులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని నంద్యాల బస్టాండులో, ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ సి సి విద్యార్థులు వాలంటీర్లతో కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ డిపో రీజినల్ మేనేజర్ రజియా




సుల్తానా మరియు డిపో మేనేజర్ జె. మాధవి లత హాజరై విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 80 మంది విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు. అందులో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు 30 మంది ఎన్సిసి వాలంటీర్లు ఉన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పర్యవేక్షణలో విద్యార్థులు బస్టాండ్ ప్రాంగణంలో ఊడ్చిపనులు, చెత్త సేకరణ, ప్రజలకు శుభ్రత అవసరంపై అవగాహన కల్పించే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.